## బాధితులకు ఎంపీ కవిత పరామర్శ

డోర్నకల్, నవంబర్ 14: మున్సిపాలిటీలోని 15వ వార్డు కౌన్సిలర్ కాలా మౌనికాజైన్ అత్త నిర్మలబాయ్ అనారోగ్యంతో బాధపడుతుండగా మంగళవారం ఎంపీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, ప్రజాప్రతినిధులతో కలిసి పరామర్శించారు. యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీ వెంట మున్సిపల్ చైర్మన్ వీ వీరన్న, వైస్‌చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్ కాలా సురేందర్ కుమార్ జైన్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్నగౌడ్ ఉన్నారు.



5వ వార్డులో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ వీరన్న

## గడపగడపకూ సంక్షేమ పథకాలు

**మున్సిపల్ చైర్మన్ వీరన్న**

డోర్నకల్, నవంబర్ 14: డోర్నకల్ మున్సిపాలిటీలో గడప గడపకూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ సంక్షేమ పథకాలు అందించినట్లు మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న అన్నారు. మంగళవారం 5వ వార్డు రాజు తండాలో మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ అయిన తర్వాత రాజుతండాను సమగ్రాభివృద్ధి చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ పథకం ద్వారా తాగు నీరు, రైతు బంధు, రైతు బీమా పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నల్లబోలు శ్రీనివాస్, కిరణ్, రమేశ్, గౌస్ పాషా పాల్గొన్నారు.

### అభివృద్ధి, పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామ రక్ష: జడ్పీటీసీ

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు శ్రీరామ రక్ష అని జడ్పీటీసీ పొడిశెట్టి కమల అన్నారు. మంగళవారం మన్నెగూడెం గ్రామంలో ఎన్నికల మ్యానిఫెస్టో వివరిస్తూ ప్రతి ఇంటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యా నాయక్ ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించినట్లు పేర్కొన్నారు. సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. తొమిదిన్నరేండ్ల అభివృద్ధి, పథకాలను చూసి కారు గుర్తుకు ఓటు వేసి ధరంసోత్ రెడ్యానాయక్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయ్‌పాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ వీరబాబు, రైతుబంధు సమితి అధ్యక్షురాలు జటంగి హైమావతి, నాయకులు పొడిశెట్టి రామనాథం, రామ్మూర్తి పాల్గొన్నారు.



మన్నెగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ కమల, నాయకులు

## బీఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

కురవి, నవంబర్ 14: బీఆర్ఎస్ గెలుపుతోనే మరింత అభివృద్ధి సాధ్యమని పార్టీ మండల అధ్యక్షుడు తోట లాలయ్య అన్నారు. మండలంలోని రాజోలు గ్రామంలో బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పని ప్రదేశాలకు వెళ్లి కూలీలకు ప్రభుత్వ పథకాలు, మ్యానిఫెస్టోను వివరించారు. కారు గుర్తుకు ఓటు వేస్తేనే సంక్షేమం, అభివృద్ధి కొనసాగుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో సర్పంచ్ షేక్ మస్తాన్, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈడిగపల్లి వీరేందర్, రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ బస్వ వీరేశ్, ఎంపీటీసీ రడం వీరన్న, నాయకులు బీ వెంకన్న, రంగ నాయకులు, సీ వెంకన్న, ఏ విష్ణువర్ధన్, పీ రామ్మూర్తి, దిలీప్, సత్యనారాయణ, జీ యాదగిరి, నాగేష్, ఉపేందర్, వెంకన్న, రమేశ్, జగన్, వీరన్న, చారి, శ్రీనివాస్, వెంకన్న, ఎం కృష తదితరులు పాల్గొన్నారు.



రాజోలులో కూలీలకు మ్యానిఫెస్టో వివరిస్తున్న లాలయ్య



చిన్నగూడూరు: మండల కేంద్రంలో ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు



నర్సింహులపేట: ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలు పంచుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

# రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

**నియోజకవర్గంలోని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల విస్తృత ప్రచారం**

మరిపెడ, నవంబర్ 14: డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ సమగ్రాభివృద్ధి సాధ్యమని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పానుగోత్ రాంలాల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సయ్యాద్ లతీఫ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలోని వార్డుల్లో ఎమ్మెల్యే రెడ్యానాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో 3200 గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు స్వయం పాలన అందించిన ఘతన కేసీఆర్‌కే దక్కిందన్నారు. షాదీ ముబారక్, మైనార్టీ గురుకులాల ఏర్పాటుతో పేద ముస్లిం కుటుంబాలకు ఆసరా కలిగిందన్నారు. పట్టణంలోరూ.2కోట్ల విలువైన భూమిని షాదీఖానకు ఎమ్మెల్యే రెడ్యానాయక్ అందజేశారన్నారు. కారు గుర్తుకు ఓటువేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ జిల్లా సభ్యుడు పీ వెంకన్న, కేలోత్ వస్రం, పానుగోత్ లక్ష్మీపతి, రెడ్డి, వీరన్న, కోఆప్షన్ సభ్యుడు ఖైరుణ్ హుస్సేన్ పాల్గొన్నారు.



మరిపెడ: కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న రాంలాల్, నినాదాలు చేస్తున్న మహిళలు, నాయకులు

**అభివృద్ధికి పట్టం కడుదాం..**

నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే ఎమ్మెల్యే రెడ్యానాయక్ గెలుపు కోసం వీరారం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు రామసహాయం సత్యనారాయణరెడ్డి ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ అమలు చేయనున్న మ్యానిఫెస్టో ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. డోర్నకల్ సమగ్రాభివృద్ధి రెడ్యాతోనే సాధ్యమన్నారు. కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధికి అండగా నిలవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకుడు గుగులోత్ రాంబాబునాయక్, తేజావత్ రవీంద్రనాయక్, జర్పుల కాలునాయక్, అజ్మీర హరినాయక్ పాల్గొన్నారు.

**'రెడ్యా'ను గెలిపిస్తే మరింత అభివృద్ధి**

నర్సింహులపేట: బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ హయంలోనే గ్రామాలు, తండాల్లో అభివృద్ధి జరిగిందని, ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తో నియోజకవర్గం సమగ్రాభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ వేముల రజితారెడ్డి అన్నారు. మంగళవారం నర్సింహులపేటలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రెడ్యానాయక్‌ను గెలిపించాలని కోరారు. మిషన్ భగీరథ ద్వారా మాత్రమే ప్రతి ఇంటికీ తాగునీరు అందుతున్నదని తెలిపారు. గ్రామంలో డబుల్‌రోడ్డు సౌకర్యంతోపాటు, సీసీ రోడ్లు ఏర్పాటు చేసిందని, పీహెచ్‌సీ, దేవస్థానం గుట్టపైకి వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటుకు నిధులు విడుదల చేశారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కర్ల నాగన్న, మాజీ సర్పంచ్ బండ భిక్షంరెడ్డి, జగదీశ్వర్, రాంరెడ్డి, భిక్షం, విజయ్‌రెడ్డి, మధార్, చంద్రశేఖర్‌గౌడ్, అభినయ్, శ్రీశైలం, ఖాజా మియా, చంద్రం, యాకయ్య పాల్గొన్నారు.



మరిపెడ: ప్రచారం నిర్వహిస్తున్న లతీఫ్

**అభివృద్ధిని చూసి ఓటెయ్యండి**

నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు కారు గుర్తుకు ఓటు వేయాలని మరిపెడ ఎంపీపీ అరుణా రాంబాబు, జడ్పీటీసీ శారదా రవీందర్ అన్నారు. మండలంలోని ఉమ్మడి ముంగిముడుగు తండాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని తండాలకు తారు రోడ్డు సౌకర్యంతోపాటు లింక్ రోడ్డు సైతం ఏర్పాటు చేసిన రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలను ప్రజలు నమ్మొద్దని, సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ తాగు నీరు అందించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, జడ్పీటీసీ గుడిపూడి మంజుల, నిత్యమ్మ, జ్యోతి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుగులోత్ రవి, సర్పంచులు శంకర్‌నాయక్, మధారి కాలు, బాబురావు, పాపారావు, నర్సయ్య, నరేశ్, వెంకన్న, వీరన్న, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి**

చిన్నగూడూరు: బీఆర్ఎస్ డోర్నకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గం అభివృద్ధి చెందిందని, అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దారాసింగ్ మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత రెడ్యానాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ మల్లయ్య, నాయకులు చెన్నయ్య, శ్రీరాములు, మూసిన్ బేగ్, శివయ్య, నరేందర్, శ్రీను, రవి పాల్గొన్నారు.



నర్సింహులపేట: ఫకీరతండాలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



మరిపెడ: వీరారంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న సత్యనారాయణరెడ్డి

## ఎమ్మెల్యే రెడ్యాపై ఆరోపణలు మానుకోవాలి

మరిపెడ, నవంబర్ 14: మండలంలోని ఉల్లేపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్‌పై కాంగ్రెస్ అభ్యర్థి రాంచంద్రునాయక్ అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని సర్పంచ్ చిర్రబోయిన ప్రభాకర్ అన్నారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలోనే కనిపించే రాంచంద్రునాయక్ ఎమ్మెల్యే రెడ్యాపై దుష్ప్రచారం చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ప్రత్యేక చొరవతో గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. చిన్నగూడూరు–మరిపెడ మధ్య అకేరువాగుపై రూ.15కోట్లతో హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరి చేయించారని, గ్రామంలో రూ.2 కోట్లతో అంతర్గత రోడ్ల నిర్మాణం చేశారన్నారు. ప్రతి ఇంటికీ తాగునీరు అందిస్తూ, పల్లె దవాఖానతో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే ఊరుకోమని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ ప్రభాకర్